క్లుప్తంగా

కోతుల బెడద తీవ్రం



కథలాపూర్‌లో ఓ ఇంటిపై కోతుల గుంపు

కథలాపూర్: మండలంలోని గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉందని ప్రజలు తెలిపారు. కోతులు గుంపుగా వచ్చి ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందర వందర చేసి వీరంగం సృష్టిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇళ్లపైన మట్టిగూన పైకప్పు ఉంటే వాటిని పీకేస్తున్నాయని పలువురు ఆందోళన చెందుతున్నారు. అధికారులు దృష్టి సారించి గ్రామాల్లో కోతుల బెడద లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సొసైటీ బాధ్యులు

ధర్మపురి: పట్టణంలో దారుల్‌ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక జామే మసీద్‌లో ఆదివారం కుల మతాలకతీతంగా పలు నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పేదవారి కోసం సొసైటీ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని డాక్టర్ ఖుద్దూస్ తెలిపారు. అనంతరం మద్యపాన నిషేధం పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ నాగలక్ష్మి, ఎస్ దినేష్, ఆసీఫ్, అహ్మద్‌ఖాన్, జయంగీర్, అన్వర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బతికపల్లి జీపీ భవనం ప్రారంభం



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న జీపీ భవనం

పెగడపల్లి: మండలంలోని బతికపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ శోభారాణి ఆదివారం తెలిపారు. పాత భవనం శిథిలావస్థకు చేరడంతో కొత్త భవనం నిర్మాణం కోసం అధికారులు నిధులు మంజూరు చేశారు. ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో పాటు మరో రూ. 5 లక్షల వరకు జీపీ నిధులు వెచ్చించి భవనం నిర్మాణం పూర్తి చేశారు. ఎట్టకేలకు పంచాయతీ భవనం నేడు ప్రారంభం కానుండడంతో సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా మల్లన్నస్వామి జాతర

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం మెట్లచిట్లాపూర్‌లో మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం జాతర ఉత్సవాల్లో భాగంగా భక్తులు మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామి వారికి సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



రాములోరి అక్షింతలతో ఊరేగింపు



చింతకుంటలో అక్షింతలు ఊరేగిస్తున్న భక్తులు

కథలాపూర్: అయోధ్యలో శ్రీరాములవారి పూజలందుకున్న అక్షింతలు కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి ఆదివారం చేరాయి. రాములోరి అక్షింతలను ప్రధానవీధుల గుండా ఊరేగించారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో జెడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు అంబల్ల శ్రీనివాస్, రాజన్న, ఉత్కం విష్ణు, ప్రేమ్‌కుమార్, మల్లయ్య, చీర్లవంచ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లెగుట్టపై పట్నాలు

మల్యాల: మండల కేంద్రంలోని మల్లెగుట్టపై ఆదివారం పట్నాల సందడి నెలకొంది. వివిధ గ్రామాల నుండి వందలాది మంది భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకుని, స్వామి సన్నిధిలో పట్నాలు వేశారు. భక్తులు బోనాలతో నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.



ఆలయంలో పట్నాలు వేసిన భక్తులు

కనుల పండువగా పడిపూజ



పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వామి

మెట్‌పల్లి: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజీత్‌రావు ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదునెట్టాంబడిని పూలతో అలంకరించారు. అనంతరం కేరళకు చెందిన గురుస్వామి శ్రీసంజీవ నంబూద్రి గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. పడిపూజలో అయ్యప్ప స్వాములు భజనలు, నృత్యాలతో హోరెత్తాయి.

ధర్మపురిలో..

ధర్మపురి: పట్టణంలోని సురేందర్ గురుస్వామి స్వగృహంలో ఆదివారం అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు పెండాల బాలకృష్ణ శర్మ, రాజేష్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కనుల పండువగా జరిపారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



ధర్మపురిలో అయ్యప్ప పడిపూజలో భక్తుల పూజలు

ట్రస్ట్ సేవలు అభినందనీయం

- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి: నితిన్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ కార్మికులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా దుస్తులు పంపిణీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత దంపతులు పేదల కోసం ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా ఎంతో మంది మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రాణవేని సత్యనారాయణ, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, డాక్టర్ ఆనంద్‌బాబు తదితరులున్నారు.



కార్మికులకు దుస్తులు అందిస్తున్న ఎమ్మెల్యే

బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం

మల్లాపూర్: బాధిత కుటుంబాలకు లయన్స్ క్లబ్ తరుపున అండగా నిలిచి ఆదుకుంటామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన గొట్టిపడుత రాజు ఉపాధి కోసం సౌదీకి వెళ్లి, పక్షవాతానికి గురై దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న విషయం తెలుసుకుని ఆదివారం బాధితుడి కుటుంబాన్ని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్, కార్యదర్శి రుద్ర రాంప్రసాద్ పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, లయన్స్‌క్లబ్ సభ్యులు మార్గం రాజేశ్వర్, క్యాతం సురేష్‌రెడ్డి, మోర సతీశ్, తిప్పర్తి రాంకిషన్, కనుక నరేశ్, బెజ్జారపు ధనుష్, పుప్పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో చల్మెడ

మేడిపల్లి: మండలంలోని తొంబరావుపేట గ్రామానికి చెందిన కృష్ణ గోపాల్‌రెడ్డి సుజాతల కూతురు వందన వివాహం త్రినయ్‌రెడ్డితో కోరుట్లలో జరుగగా, వివాహానికి వేములవాడ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జెడ్పీటీసీ నాగం భూమయ్య, మ్యాకల ఎల్లయ్య, సాయిరెడ్డి, రవికుమార్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మల్యాల: మండల కేంద్రానికి చెందిన మల్యాల లక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కటుకం వినయ్ ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించి, అండగా నిలుస్తామని భరోసానిచ్చారు. 25 కిలో బియ్యంతోపాటు, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల సతీశ్‌రెడ్డి, శనిగరపు తిరుపతి, కోరెపు వెంకటేశ్, నక్క అనిల్, శ్రీకోటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి యువతి పెళ్లికి చేయూత



కానుక అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు, సర్పంచ్

ఇబ్రహీంపట్నం: మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన లక్ష్మణ్ కూతురు వందన అనే నిరుపేద మహిళ వివాహానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూతనందించారు. ట్రస్ట్ సభ్యులు పెళ్లి కోసం పుస్తెమెట్టెలు, చీరతో పాటు 200 మంది భోజనానికి సాయం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్ గౌడ్, ఓంకార్ నందు, ప్రణయ్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

రాయికల్: పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు, ప్రజలు ఆదివారం ముందస్తు నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు. యువకులు, మహిళలు ఉత్సాహంగా గడిపి 2023 కు వీడ్కోలు పలుకుతూ 2024కు స్వాగతం పలికి సందడి చేశారు. రాయికల్ పట్టణంలోని ఆర్యవైశ్య మహిళ కిట్టి పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



కిట్టి పార్టీలో కేక్ కట్ చేస్తున్న మహిళలు

ముమ్మరంగా వాహనాల తనిఖీ

కథలాపూర్: కోరుట్ల- వేములవాడ రోడ్డుపై కథలాపూర్ శివారులో ఆదివారం రాత్రి పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. వాహనాలపై వెళ్లే డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేశారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన వారికి జరిమానా విధించారు. రాష్ డ్రైవింగ్ చేసిన పలువురికి కౌన్సెలింగ్ ఇచ్చారు. తనిఖీల్లో ఎస్సై కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వాహనదారుడికి టెస్ట్ చేస్తున్న ఎస్సై

సారంగాపూర్ మండలంలో..

సారంగాపూర్: నూతన సంవత్సర వేడుకలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని పేర్కొన్నారు.

అడ్లగట్ట ట్రస్ట్ సేవలు ప్రారంభం

మేడిపల్లి: మండలంలోని దమ్మన్నపేటకు చెందిన అడ్లగట్ట లక్ష్మీనారాయణ పేరు మీద చారిటబుల్ ట్రస్ట్ సేవలను ఆదివారం ఆయన భార్య మాజీ జెడ్పీటీసీ లలిత, కుమారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పడకంటి నవనీతకు రూ.5 వేల సాయం అందించారు. రానున్న రోజుల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏనుగు లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, జవ్వాజి సాయిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, రాజ్‌కుమార్, దావయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

కోరుట్ల రూరల్: మండలంలోని చిన్నమెట్‌పల్లిలోని శ్రీ భక్తాంజనేయ ఆలయ ఆవరణలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. భవన నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రూ. 4.5 లక్షల నిధులు మంజూరు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పంచిరి విజయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మైసమ్మకు మొక్కులు

మండలంలోని సంగెంలో గీత కార్మికులు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మైసమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు.

మసీద్ కమిటీ అధ్యక్షుడిగా రాజ్ మహ్మద్

మల్లాపూర్: మండలంలోని మసీద్ కమిటీ అధ్యక్షుడిగా మహ్మద్ రాజ్‌మహ్మద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని జామే మసీద్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా షేక్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా ఎండీ.మహ్మద్‌ఖాన్ రఫీ, కోశాధికారిగా ఎండీ.బాబా ఫరీద్, కార్యదర్శులుగా ఎండీ.సాదుల్లా, అబ్దుల్ రఫీక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎండీ రాజ్‌మహ్మద్ మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం, ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో, కమిటీ సభ్యుల ప్రోత్సాహంతో జామే మసీద్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు ఎండీ. మహబూబ్, మదర్, సాకిర్, అఫ్సర్, షేక్ ఖాజా, మేరాజ్, రషీద్, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మల్లాపూర్: రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనంగా రూ.30 వేలు చెల్లించాలని రేషన్ల డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం చంద్రప్రకాశ్ గౌడ్ డిమాండ్ చేశారు. మల్లాపూర్‌లో ఆదివారం మాట్లాడారు. రేషన్ దుకాణాలను సూపర్‌మార్కెట్లుగా మార్చి మరిన్ని నిత్యావసర వస్తువులను అందుబాటులోకి తేవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ డీలర్లను బ్యాంకింగ్ కార్పోరేట్ ఏజెంట్‌గా గుర్తించి, వారి కుటుంబసభ్యులకు హెల్త్ కార్డులు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం సభ్యులు డప్పుల నర్సయ్య, మేడి గంగాధర్, ఇస్లావత్ శ్రీనివాస్, పబ్బ మారుతి, అశోక్, ఇల్లెందుల మురళి, విజయ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి విరాళం

జగిత్యాలజోన్: జిల్లా కేంద్రంలోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమానికి రాంబజార్‌కు చెందిన బూస మురళీధర్–శారద దంపతులు ఆదివారం రూ. 25 వేల విరాళం అందజేశారు. తమ కుమారుడు వినయ్‌కుమార్ ఉద్యోగ రీత్యా అమెరికా వెళ్లుతున్న సందర్భంగా విరాళం అందజేశారు. కార్యక్రమంలో శీతల, వినోద్‌కుమార్, శ్వేత, సాన్విక, కమల, రాజ్‌కిరణ్ పాల్గొన్నారు.









